

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 235 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 22, జూలై 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# మిషనరీ ఆస్తులు మింగేశారు



క్రైస్తవ భూములను కాజేచేస్తున్నారు.. క్రైస్తవ ఆస్తులపై దౌర్జన్యపు కబ్జాలకు పాల్పడుతున్నారు

ఎళ్ళ తరబడి భూముల అమ్మకాలు పెడుతూనే ఉన్నారు

క్రైస్తవుల మధ్య ఐక్యత లోపమే భూముల అమ్మకాలకు కారణం

మిషనరీల సేవలను పూర్తిగా మూసివేసే కుట్రలు జరుగుతున్నాయి

వేలకోట్ల ఆస్తులను విలువలు లేకుండా అమ్ముతున్నారు

కాపాడుకుందాం.... కాపాడుకుందాం.... క్రైస్తవాస్తులను కాపాడుకుందాం

దేవునికి విరోధముగా ఏర్పడినది ఏదియు నిలవనేరదు

సివిల్ సూట్ 124/1994 కోర్టు ఉత్తర్వులను ధిక్కరిస్తున్నారు

19/12/2024న మద్రాస్ కోర్టు ఉత్తర్వులను మంజూరు చేసింది.

సొంత జీతాలు, సొంత డబ్బులతో మిషనరీ సేవలు కొనసాగిస్తున్న సిబిసి హన్మకొండ సంఘస్థులు : డాక్టర్ బరిగెల శివ






**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

మిషనరీల ఆస్తులను కాపాడుకోవడంలో క్రైస్తవుల శక్తిసామర్థ్యాలు తగ్గిపోతున్నాయని క్రైస్తవులు శాంతి మార్గంలో సంయమనాన్ని పాటిస్తుండడం వల్ల భూకబ్జాదారులు రెచ్చిపోతున్నారని.డాక్టర్ బరిగెల శివ అన్నారు.తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్,తమిళనాడు, రాష్ట్రాలలో గల మిషనరీ భూములను మిషనరీ ఆస్తులను, క్రైస్తవ ఆస్తులను అక్రమ పద్ధతిలో అమ్మకాలకు పెట్టి వేలకోట్ల విలువ కలిగిన ఆస్తులను సునాయాసంగా అమ్మేస్తున్నారన్నారు.న్యాయస్థానాలు వెల్లడించిన ఉత్తర్వులను ధిక్కరిస్తూ వ్యతిరేకిస్తూ క్రైస్తవ ఆస్తులపై కన్నేస్తున్న భూ కబ్జాదారుల పట్ల ఇటు ప్రభుత్వం అటు పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలన్నారు.క్రైస్తవ ఆస్తులతో భూ

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ

సీఎం రేవంత్ రెడ్డి

భారీ వర్షాల వల్ల ఏ ప్రమాదం జరగకుండా చూడాలి

పిడుగుపాటు వల్ల మానవ, పశువు ప్రాణ నష్టం కల్గకుండా చర్యలు

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు

ఎరువుల డీలర్ల దగ్గర ఉన్న స్టాక్ వివరాలు నోటీస్ బోర్డు పై నమోదు చేయాలి

నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు

వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రేషన్ కార్డుల పంపిణీ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

5




## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం

లోక్‌సభలో నినాదాలతో తొలిరోజు వాయిదా

రాజ్యసభలో నలుగురు కొత్త సభ్యుల ప్రమాణం

2



## పార్లమెంట్‌లో వ్యూహంపై మోడీ చర్చలు

మంత్రులతో ప్రధాని సమీక్ష

**న్యూఢిల్లీ,జూలై21(జై భీమ్ న్యూస్):**

పార్లమెంటు- సమావేశాల్లో తొలిరోజు గందరగోళ పరిస్థితి నెలకొంది. పహల్గాం దాడి, ఆపరేషన్ సింధూర్, అహ్మదాబాద్ విమాన ప్రమాదాలపై మోడీ స్పందించాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టడంతో గందరగోళం నెలకొంది. ఈ సమయంలోనే ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన పార్లమెంట్ హౌస్‌లో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జెపి నడ్డా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, న్యాయ మంత్రి అర్జున్ మేఘ్వాల్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తోపాటు- పలువురు మంత్రులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో సభ అజెండాలు, ప్రతిపక్షాలను ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపైన ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. పలు కీలకమైన బిల్లును ఆమోదింపజేసుకునేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపైన చర్చించినట్లు తెలుస్తున్నది. అయితే ఈ సమావేశ అజెండాపై ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.





## సర్పంచ్ ఎన్నికలు బిఆర్ఎస్ కీలక నిర్ణయం

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్ణయించారు. కోర్టు ఆదేశాల నేపథ్యంలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వ నిర్వహించే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ సమావేశాలతో స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సంసిద్ధం చేయాలని పార్టీ నేతలను ఆదేశించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు తమ జిల్లాల్లోని ప్రతీ నియోజకవర్గ కేంద్రంలో ఈ సమావేశాలు నిర్వహించేలా సమన్వయం

- మిగతా 2లో..

# మిషనరీ ఆస్తులు మింగేశారు
















మొదటి పేజీ తరువాయి

వ్యాపారాలకు పాల్పడితే క్రైస్తవులు ఏమి చేయలేరని అనుకోవడం పూర్తి పొరపాటన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కావలి ప్రాంతంలోని ఆఫీసును అడ్డగా మలుచుకోని తప్పుడు దృవపత్రాలతో విలువైన క్రైస్తవ ఆస్తులను జిడిడి దివాకర్ (పిఏబిసి)ప్రాపర్టీస్ ఆఫ్ అసోసియేషన్ బాప్టిస్ట్ చర్చెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో అనధికార హక్కులతో అమ్మకానికి పెడుతూ క్రైస్తవ సంఘాల మధ్య అలజడులు గొడవలు సృష్టిస్తున్నారన్నారు.కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే సికింద్రాబాద్ బాప్టిస్ట్ సంఘం ఆధ్వర్యంలో 11 ఎకరాల విలువైన భూములు ఉండగా చర్చి స్థలం మినహాయించి పూర్తిగా విక్రయాలకు పాల్పడినట్లు తెలుస్తుందన్నారు.సూర్యాపేటలో 100 ఎకరాలకు గాను 99 ఎకరాలు అమ్మి వేయబడగా ఒక్క ఎకరం మాత్రమే మిగిలి ఉందన్నారు.నల్గొండలో 40 ఎకరాలకు గాను 39 ఎకరాలు అమ్ముకొగా కేవలం ఒక్క ఎకరం మాత్రమే మిగిలి ఉందన్నారు.జనగాం ప్రాంతంలో 60 ఎకరాలు ఉంటుండగా 58 ఎకరాలు అమ్మేవేయబడగా కేవలం రెండు ఎకరాలు మాత్రమే మిగిలి ఉందన్నారు.హన్మకొండ ప్రాంతంలో సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో 11 ఎకరాలకు గాను రెండు ఎకరాలు అమ్మి వేయకూడదు 9 ఎకరాల భూమిని సెంటినరీ బాప్టిస్ట్ సంఘస్తులు,సంఘ పెద్దల ఆధ్వర్యంలో సంఘ కాపరుల సూచనల మేరకు 9 ఎకరాల విస్తీర్ణాన్ని కాపాడుకుంటూ మిషన్ హాస్పిటల్,విలియం కేరి ఒకేషనల్ ఇంటర్ కాలేజ్, నర్సింగ్ స్కూల్ ,తిలాజికల్ కాలేజ్ వివిధ మిషనరీ సేవలను ప్రభుత్వ ఆమోదిత హక్కులతో సేవలందిస్తున్నారన్నారు.వీటన్నిటికీ స్వచ్ఛంద సంస్థల సేవల హొదాను పొందుకొని ప్రభుత్వ ఐటీ మినహింపులతో సేవలు చేస్తున్న ఏకైక సంస్థగా సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ చరిత్ర సృష్టించింది అన్నారు.కేవలం సిబిసి సంఘస్థులు వాళ్ళ జీతాలు సొంత డబ్బులతో స్వచ్ఛంద సంస్థలను నడిపిస్తూ నర్సింగ్ విద్యార్థులకు (ఆర్ఫన్) అనాధ పిల్లలకు,మిషన్ హాస్పిటల్ ద్వారా పేదలకు స్వచ్ఛందంగా సేవలు కొనసాస్తున్నారన్నారు.1979లో ఆంధ్ర ప్రాంతానికి చెందిన సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ కన్నయ్య నివేదికను విడమరుస్తూ క్రైస్తవ భూములను క్రైస్తవ ఆస్తులను అమ్మకానికి పెట్టిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.1980లో క్రైస్తవ బాప్టిస్ట్ సంఘాలలో ప్రధాన సంస్థలైన (పీఏబీసీ)ప్రాపర్టీస్ ఆఫ్ అసోసియేషన్ బ్యాటరీ చార్జెస్ (ఎస్ఏబీసీ)సమావేశం ఆఫ్ అసోసియేషన్ బాప్టిస్ట్ చర్చెస్ సంస్థలు సంయుక్తంగా సమన్వయ ఉప్పందానికి వచ్చి ఆస్తుల అమ్మకానికి ఏ విధంగా సహకరించేది లేదని పూర్తిగా తీర్మానానికి వచ్చి జస్టిస్ కన్నయ్య నివేదికను బలపరుస్తూ అంగీకరిస్తూ న్యాయస్థానాలకు కట్టుబడి ఉంటామని తీర్మానించుకున్నారన్నారు.అదే సమయంలో 1994లో (సిఎస్ )సివిల్ సూట్ నెంబర్ 124/1994 మద్రాస్ న్యాయస్థానంలో మిషనరీ ఆస్తులపై కేసు వేయబడగా దివి 19/12/2024 న 400 పేజీలతో కూడిన ఉత్తర్వులను మద్రాస్ కోర్టు మంజూరు చేసిందన్నారు.అందులో ప్రధానంగా నాలుగు అంశాలను కీలకంగా పొందుపరుస్తూ (పీఏబీసీ)ప్రాపర్టీస్ ఆఫ్ అసోసియేషన్ బాప్టిస్ట్ చర్చెస్ సంస్థను రద్దు పరుస్తున్నట్లు ఆజ్ఞాపించిందన్నారు.గతంలో అమ్మకానికి పెట్టిన క్రైస్తవ మిషనరీ ఆస్తులన్నీ చెల్లుబాటు కావని నిర్ధారించిందన్నారు.తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలలోని మిషనరీ క్రైస్తవ ఆస్తులు భూములను గతంలో అమ్మిన వాటిని తిరిగి రికవరీ చేసుకోవాలని తీర్పునిచ్చిందన్నారు.పిఏబిసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని తీర్పునిచ్చిందన్నారు.ఈ ప్రధానమైన నాలుగు అంశాలను కోర్టు తీర్పులో పొందుపరిచి మూడు రాష్ట్రాల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రధాన క్రైస్తవ మిషనరీ ఆస్తుల సర్వే నెంబర్లను ఆస్తుల వివరాలను క్రయవిక్రయాలు చేసిన వ్యక్తుల పేర్ల జాబితాలను అన్నిటిని పొందుపరుస్తూ 400 పేజీలతో ఉత్తర్వులను వెలువరించడం మూడు రాష్ట్రాల క్రైస్తవ బాప్టిస్ట్ సంఘాలకు ఊరట లభించిందన్నారు.కోర్టు కేసును ధిక్కరిస్తూ క్రయవిక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులలో పేర్కొనబడిందన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రక్షించబడిన ఒకే ఒక క్రైస్తవ ఆస్తి హన్మకొండ సెంటినరీ బాప్టిస్ట్ సంఘంలో కలవన్నారు.మిషనరీ ఆస్తులను భూములను అమ్మడానికి కొనడానికి ఏమాత్రం వీలులేదని సివిల్ సూట్ కోర్టు ఆర్డర్ మంజూరు చేయబడినప్పటికిని హన్మకొండ సైంటినరీ బాప్టిచర్చ్ క్రైస్తవ మిషనరీ ఆస్తులను భూములను క్రయ విక్రయాలు చేయడానికి కొంతమంది వ్యక్తులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని అనదికార హొదాలో అక్రమ హొదాలో తప్పుడు దృవపత్రాలు సృష్టించుకుని కొర్టుకు విరుద్ధంగా భూముల అమ్మకాలను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారన్నారు.మద్రాస్ కోర్టు ఆజ్ఞాపించిన తీర్పును పూర్తిగా ధిక్కరిస్తూ ఒకవైపు అమ్మబడిన ఆస్తులని రికవరీ చేయమని పేర్లతో సహా కోర్టు ఆర్డర్లో పొందుపరుచబడి యుండగా హన్మకొండ సెంటినరీ బాప్టిస్ట్ సంఘంలో మాత్రం రేణుకుంట్ల జాన్సన్,జన్ను దేవానంద్ అను ఇద్దరు వ్యక్తులు బలవంతంగా భూములను కబ్జాలు చేయడానికి కోర్టుకు విరుద్ధంగా అమ్మకాలకు పెట్టడానికి సంఘస్తులను పలుమార్లు బెదిరింపులకు పాల్పడుతూ ఉండటమే కాకుండా పోలీస్ స్టేషన్లో తప్పుడు వినతి పత్రాలు ఇస్తూ రాజకీయ నాయకులు పోలీస్ అధికారుల ప్రోద్బలంతో సంఘస్తులను తీవ్రంగా బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు.గతంలో మిషన్ ఆస్తుల కాంపౌండ్ కూల్చివేసిన సందర్భాలు కలవన్నారు.అదే కాంపౌండ్ గోడాను దివి 20/7/2025న సిబిసి సంఘస్తులు ఆస్తులను కాపాడుకోవాలని కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా కూల్చివేయబడ్డ గోడను తిరిగి నిర్మించుకొని భూముల రక్షణకు పాటుపడుతున్నారన్నారు.ఆదివారం ఆరాధన అనంతరం మిషన్ కాంపౌండ్ ఆస్తుల చుట్టూ శాంతి ర్యాలి నిర్వహించి యుద్ధము యెహోవాదే యుద్ధము యెహోవాదే రాజులు మనకెవ్వరు లేరు శూరులు మనకు ఎవ్వరు లేరు సైన్యములకు అధిపతి ఐన యెహోవా మన అండ అంటూ క్రైస్తవ పాటలు పాడుతూ శాంతి ర్యాలిని నిర్వహించారన్నారు.ఈ సందర్భంగా క్రైస్తవ సంఘ కాపరులు సంఘ పెద్దలు క్రైస్తవ ఆస్తులను కాపాడుకునే విషయంలో వాళ్ళ స్పందన తెలియజేస్తూ గంటల తరబడి ప్రార్థించడమే మాకు తెలిసిన ఆయుధమని తెలిపినట్లు సూచించారన్నారు.దేవునికి విరుద్ధముగా ఏర్పడినది ఏదియు నిలువ నేరదని సంఘస్తులు స్లొగన్స్ ఇస్తూ ప్లకార్డులు పట్టుకొని మిషనరీ ఆస్తులను రక్షించుకోవడానికి తీవ్రంగా కష్టపడుతున్నారన్నారు.స్థానిక రాజకీయ నాయకులు పోలీసు ఉన్నతాధికారులు సిఎస్ నెంబర్ 124/1994 కోర్టు ఆర్డర్ను పరిశీలించి పరీక్షించి కోర్టు ధిక్కరణకు పాల్పడుతూ అక్రమ పద్ధతిలో భూ క్రయవిక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరినారు.క్రైస్తవులలో ఐక్యత పూర్తిగా నశించిపోయినందునే క్రైస్తవ సంఘాలపై దాడులు పెరిగిపోతున్నాయని అందులో భాగంగానే సికింద్రాబాద్ బాప్టిస్ట్ సంఘం సంఘ కాపరి డాక్టర్ ప్రవీణ్ పగడాలను హతమార్చినట్లు పేర్కొన్నారు.క్రైస్తవ సంఘస్తులు క్రైస్తవ సంఘాలు, క్రైస్తవ సమాజం ఐక్యమత్యంతో ముందుకు సాగుతూ అన్ని విధాల శక్తిసామర్థ్యాలను కూడబెట్టుకోవాలని అదే తరుణంలో క్రైస్తవ సంఘాల ఆస్తులను కాపాడడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్న వ్యక్తులను కాపాడుకోవడంలో ముందుకు రావాలన్నారు.హన్మకొండ బాప్టిస్ట్ సంఘం కొనసాగిస్తున్న మిషనరీ సేవలకు జై భీమ్ సంస్థ చైర్మన్ గా 100శాతం సపోర్టుగా నిలుస్తానని హామీ ఇచ్చారు.క్రైస్తవ సంఘాల రక్షణ కోసం క్రైస్తవ ఆస్తుల రక్షణ కోసం క్రైస్తవ సమాజాన్ని బలపరచడం కోసం ఒంటరిగా పోరాటం చేస్తున్న జై భీమ్ సంస్థకు క్రైస్తవ సమాజం క్రైస్తవ మేధావులు క్రైస్తవ విశ్వాసులు అండగా నిలుస్తూ జై భీమ్ సంస్థను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య తదనంతరం జై భీమ్ సంస్థపై ఎనలేని కుట్రలు పెరిగిపోయాయని వాటిని తట్టుకోవడం కోసం సంస్థ యజమానిగా ఎంతో ఆర్థికంగా వెనుకబడిపోయారని తెలంగాణ క్రైస్తవ సమాజానికి గుర్తుకు చేశారు.క్రైస్తవ ఆస్తుల జోలికి గాని మిషనరీ ఆస్తుల జోలికి గాని క్రైస్తవ భూముల జోలికి గాని వచ్చినవాళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ ప్రత్యేక సందర్భంలో కాకతీయ విశ్వవిద్యాలయ తెలంగాణ విద్యార్థి ఉద్యమ నేత డాక్టర్ మంద వీరస్వామి మాట్లాడుతూ.సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ భూముల జోలికి ఎవ్వరు వచ్చిన తెలంగాణ ఉద్యమాన్ని తలపించే విధంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.తెలంగాణ ఉద్యమకారులతో సమావేశం ఏర్పాటు చేసుకొని పదివేల మందితో సెయింట్నరీ బాప్టిస్ట్ సంఘం మిషనరీ క్రైస్తవ ఆస్తులను కాపాడుకోవడానికి పోరాటాలు చేస్తామంటూ తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.క్రైస్తవ భూములపై రాజకీయాలు చేసే వ్యక్తులు మరొకసారి పునరాలోచించుకోవాలని తెలిపినారు.క్రైస్తవులే క్రైస్తవ ఆస్తులను క్రైస్తవ భూములను అమ్మకానికి పెడితే అన్యులు రెచ్చిపోయే ఆస్కారం ఉంటుందని ప్రత్యేకించి గుర్తుకు చేశారు.అక్రమ పద్ధతిలో కోర్టు తీర్పుకు విరుద్ధమైన ప్రయావిక్రాయాలను కొనసాగిస్తే విద్యార్థి లోకమంతా ముందుకొచ్చి ఉద్యమిస్తామంటూ సెంటినరీ బాప్టిస్ట్ సంఘం పోరాడుతున్న ఆస్తుల రక్షణకు సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

# సర్పంచ్ ఎన్నికలు బిఆర్ఎస్ కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశాల్లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జడ్పీ చైర్మన్లు, కార్పొరేషన్ మాజీ చైర్మెన్లు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సీనియర్ నేతలు పాల్గొనాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీను అమలు చేయకుండా కాంగ్రెస్ చేస్తున్న మోసాలతో పాటు రేవంత్ ప్రభుత్వ అవినీతి, అప్రజాస్వామిక విధానాలు, వైఫల్యాలను గ్రామగ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. రైతుబంధు ఇవ్వకుండా అన్నదాతలకు రేవంత్ సర్కార్ చేసిన ద్రోహాన్ని ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో యూరియా, విత్తనాల కొరత తీవ్రంగా వేధిస్తున్నా కూడా ఈ ప్రభుత్వం ఆ సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైనాన్ని తెలియచేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన 20 నెలల నుంచి సాగునీటి నుంచి విద్యుత్ సరాఫరా దాకా అన్నదాతలకు కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని చెప్పాలన్నారు. రేవంత్ ప్రభుత్వ చేతకానితనంతో పాలన అస్తవ్యస్తంగా మారి గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందన్న సంగతిని చెప్పాలన్నారు.

## తెలంగాణ రైజింగ్-2047 విజన్‌కు అనుగుణంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్ (ఏటీసీ) రూపుదిద్దుకోవాలి

సీఎం రేవంత్ రెడ్డి



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

తెలంగాణ రైజింగ్-2047 విజన్‌కు అనుగుణంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్ (ఏటీసీ) రూపుదిద్దుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్దేశిత సమయానికి అనుగుణంగా వీలైనంత త్వరగా ఏటీసీల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని చెప్పారు. ఏటీసీల అభివృద్ధి, పనుల్లో పురోగతిపై డా.బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి మంత్రి వివేక్ వెంకటస్వామితో పాటు ఉన్నతాధికారుల సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఏటీసీలు తెలంగాణ యువతకు అత్యాధునిక శిక్షణా సంస్థలు అన్న పేరుతో రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. మారుతున్న పరిస్థితులు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులు, శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని ఐటీఐలను ఏటీసీలుగా మార్చడంలో జరుగుతున్న అభివృద్ధి, పనుల్లో పురోగతిపై ముఖ్యమంత్రి గారు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మూడు దశల్లో 111 ఏటీసీలను అభివృద్ధి చేపట్టినట్టు అధికారులు వివరించారు. అందులో మొదటి దశలో 25, రెండో దశలో 40, మూడో దశలో 46 ఏటీసీలను అభివృద్ధి చేయనున్నట్టు చెప్పారు. మొదటి రెండు దశలకు సంబంధించి ఇప్పటికే 49 ఏటీసీలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఏటీసీలను వీలైనంత తొందరగా పూర్తి చేసేందుకు అవసరమైతే నైపుణ్యం కలిగిన నిర్మాణ సంస్థల సహకారం తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. జరుగుతున్న పనులను పరిశీలించడానికి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని చెప్పారు. అలాగే, జినోమ్ వ్యాలీలో ఒక మోడల్ ఏటీసీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఫార్మా, బయో టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ పరిశ్రమల అవసరాలకు తగినట్టుగా శిక్షణ అందించే కోర్సులను అక్కడ నిర్వహించాలని చెప్పారు. అందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించడంతో పాటు అధునాతన సెంటర్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను తయారు చేయాలన్నారు.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం

**లోక్‌సభలో నినాదాలతో తొలిరోజు వాయిదా**

**రాజ్యసభలో నలుగురు కొత్త సభ్యుల ప్రమాణం**

**న్యూఢిల్లీ,జూలై21(జై భీమ్ న్యూస్):**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు లోక్‌సభ, రాజ్యసభ సమావేశమయ్యాయి. తొలుత పహల్గాం ఉగ్రదాడి, ఎయిరిండియా విమాన ప్రమాద మృతులకు ఉభయ సభలు నివాళులర్పించాయి. రాజ్యసభలో కొత్తగా ఎంపికైన నలుగురు ఎంపీలు ప్రమాణస్వీకారం చేశారు. అటు- లోక్‌సభలో విపక్షాలు నిరసనకు దిగాయి. ఆపరేషన్ సిందూర్'తో పాటు పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్‌సభలో విపక్షాలు ఆందోళన చేపట్టాయి. తామిచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చించాలని పట్టుబట్టాయి. అయితే ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి, మీరు చర్చక్రమంలో వస్తే సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని స్పీకర్ ప్రకటించారు. పోడియంలోకి రావడం, నిలబడి నినాదాలు చేయడం తగదని అన్నారు. వారి నినాదాల నడుమ స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ప్రతిపక్ష ఎంపీలు నిరసన విరమించాలని సభాపతి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ వారు వినిపించుకోకపోవడంతో సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పార్లమెంటు సమావేశాలు జరగడం ఇదే తొలిసారి. ఆగస్టు 21 వరకు 21 రోజుల పాటు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ సహా అనేక అంశాలపై ప్రశ్నల్ని సంధించడానికి విపక్షాలు మూకుమ్మడిగా సిద్ధమయ్యాయి. తాము లేవనెత్తే అంశాలపై ప్రధాని స్పందిం చాల్సిందేనని డిమాండ్ చేస్తున్నాయి. అయితే, పార్లమెంటు- నియమాలు, సంప్రదాయాలకు అనుగుణంగా 'ఆపరేషన్ సిందూర్' సహా అన్ని అంశాలు చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే స్పష్టం చేశారు.



## సంపాదకీయం

# విపక్షంగా విఫలం అవుతోన్న కాంగ్రెస్ !

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. యధావిధిగానే వాయిదాలతో సమావేశాలు స్వాగతం పలికాయి. ప్రతి సమావేశంలోనూ ఇలాగే జరుగుతోంది. పార్లమెంట్ ప్రజల కోసం ఉద్దేశించిందిన్న ఇంగితం అధికార, విపక్షాలకు ఉండడం లేదు. మొక్కుబడిగా సమావేశాలకు హాజరు కావడం, బత్తా పుచ్చుకోవడం, ప్రజల నెత్తిన పన్నులు రుద్దడం అన్న తంతు కొన్నేళ్లుగా సాగుతోంది. నిజంగానే మనం ప్రజలకు న్యాయం చేస్తున్నామా అన్న ఆలోచన ఏ నాయకుడూ చేయడంలేదు. తొలిరోజే వాయిదా తీర్మానాలు ఇవ్వడం, గొడవ చేయడం వంటి చర్యలు ఈ సమావేశాల్లోనూ కనిపించాయి. దీంతో వాయిదాతో స్పీకర్ ఓం బిర్లా సమావేశాలకు శ్రీకారం చుట్టారు. గొడవ చేస్తేనే ప్రతిపక్షం అన్న రూఢి నాటుకుపోయింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఎప్పుడూ విఫలం అవుతూనే ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించేందుకు కొన్ని పద్దతులు ,రూల్స్ ఉన్నాయి. ఏ సమస్యనైనా చర్చించి, జవాబు రాబట్టడం ద్వారా ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు. కానీ కాంగ్రెస్ అలా చేయడం లేదు. ఇండియా కూటమిగా జట్టు కట్టినా పార్లమెంట్ అంటే అధికార బిజెపికి భయం లేకుండా పోతోంది. ఎందు కంటే బలహీనమైన ప్రతిపక్షం, పేలవమైన తీరు కారణంఅని చెప్పవచ్చు. పార్లమెంట్ సమావేశాలు ఆగస్ట్ 21 వరకు అంటే దాదాపు నెలరోజుల పాటు కొనసాగనున్నాయి. ఆగస్టు12 నుంచి 18 వరకు సమావేశాలకు సెలవులు ఉంటాయి. ఈ సమావేశాల్లో మొత్తం 7 పెండింగ్ బిల్లులతో పాటు మరో 8 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. ఇక, దేశ భద్రతకు సంబంధించిన పలు కీలక విషయాలను పార్లమెంటులో చర్చించాలని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ వంటి వాటిపై చర్చించాలని ఇండియా కూటమి పట్టుపట్టాలని కోరుకుంటోంది. తానే యుద్ధం ఆపించానని ట్రంప్ పదేపదే చెప్పడం, దేశ ఆంతరంగిక విషయాలలో ప్రమేయం అయిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. ట్రంప్ వ్యాఖ్యలపై మోడీ పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని, ఇంతకు అమెరికా పట్ల ఎటువంటి వైఖరి ఉందనేది తెలియచేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయనున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలు వాడీ వేడీగా జరగ నున్నాయి. అయితే, ఆపరేషన్ సింధూర్‌పై చర్చించేందుకు సిద్ధమేనని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసింది. నిజానికి ఈ సమస్యలను ఏదో ఒకరూపంలో చర్చించి, సమాధానాలు రాబట్టవచ్చు. ప్రశ్నోత్తరాల సమయంలో వాటిని కొనసాగించడం ద్వారాను సమస్యలకు పరిష్కారం కనుగొనవచ్చు. కానీ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అలా చేయడం లేదు. కేవలం రచ్చచేయడం ద్వారా వార్తల్లోకి ఎక్కాలని చూస్తోంది. ప్రజలు ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా ఎజెండాను రూపొందించుకోవడంలో కాంగ్రెస్ ప్రతిసారీ విఫలం అవుతోంది. పార్లెంట్ లోపలా,బయటా విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం విఫలమవుతోంది. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ వెనుకబడుతున్నారు. దీనికి కారణం స్పష్టమైన విధానాలు. నాయకత్వ లోపాలే కారణంగా చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు అనగానే ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్న ఆలోచనలు చేయాలి. పార్లమెంటులో ఎలా చర్చిస్తే ప్రభుత్వాన్ని నిలదీయవచ్చన్న వ్యూహం ఉండాలి. ఇలాంటి వ్యూహాలు లేకపోవడం వల్లనే కాంగ్రెస్ కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమవుతోంది. అలాగే యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. సమస్యలు ఎదురైనప్పుడు సత్తా చాటాలి. అందుకు పార్లమెంట్ మంచి వేదిక. ముందుతరం కాంగ్రెస్ నాయకత్వం అనుసరించిన విధానాలు ఏమిటి? ఇప్పుడు ఆ పార్టీ యువ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలు ఏమిటి? అని ప్రశ్నించుకుంటే జవాబు లభించగలదు. ప్రధానంగా ఓ 20 రోజుల పాటు జరిగే పార్లమెంటులో ఏయే అంశాలు చర్చించాలి, ఎలా చర్చించాలి అనే ప్రణాళిక ఉండాలి. కానీ అలా జరగడంలేదు. రాహుల్‌కు నాయకత్వ లక్షణాలు ఎలాగూ లేవు. కనీసం ఇతర సీనియర్ నేతలతో చర్చించి, పార్లమెంట్ వ్యూహం అనుసరించాలి. అదీ చేయడం లేదు. ఈ కారణంగా మెజారిటీ ప్రజలు క్రమంగా ఆ పార్టీకి దూరమవుతూ వచ్చారు. నెహ్రూ,ఇందిరాగాంధీ అనుసరించిన విధానాలను కూడా రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం ఆశ్చర్యంగా ఉంది. సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను, పోకడలను ఆకళింపు చేసుకొని అందుకు అనుగుణంగా పార్టీకి దిశానిర్దేశం చేయడంలో రాహుల్‌గాంధీ విఫలం అవుతున్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణం గా వ్యూహ రచన చేస్తూ పార్లమెంటులో తన వాగ్ధాటిని వినిపిస్తున్నారు. సమస్య ఏదైనా సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. అలాంటప్పుడు సమస్యను ఎలా, ఎప్పుడు చర్చించాలన్న వివేచన చేసుకోవాలి. అదేపనిగా వాయిదా తీర్మానాలు ఇవ్వడం, వాటిని స్పీకర్ తిరస్కరించడం షరామామూలుగా జరిగే ప్రక్రియ. అలాకాకుండా సమస్యలను గుర్తించి, వాటిపై అధ్యయనం చేసి, నోటీసులు ఇచ్చి చర్చకు పట్టుబట్టాలి. అలా చేయడంలో కాంగ్రెస్, దానిని అనుసరిస్తున్న ఇతర పార్టీలుకూడా విఫలం అవుతున్నాయి. తక్షణ చర్చ అన్నది దేశంలో కొంపలు అంటుకుంటే తప్ప జరగదు. ఈ మాత్రం కూడా తెలియని వారు మన నేతులగా ఉండడం దేశం చేసుకున్న దౌర్భాగ్యం. పార్లమెంట్ సమయాన్ని వృధా చేయకుండా సమస్యలను చర్చించేలా చేస్తు తప్ప ప్రజలు నమ్మరు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న విధానాలు ఏమిటి? ఎన్నికల్లో ఆయన విజయాలు అందుకోవడానికి కారణం ఏమిటి? అని అధ్యయనం చేయకుండా కాలం చెల్లిన నినాదాలను అందిపుచ్చుకోవడం అవివేకం అవుతుంది. అందుకే భారతీయ జనతా పార్టీ మెజారిటీ ప్రజలకు చేరువ అవుతుండగా, కాంగ్రెస్ పార్టీ దూరమవుతోంది. ఈ వాస్తవాన్ని గుర్తించకుండా, యువతరం మనోభావాలతో పొంతన లేకుండా రాహుల్‌గాంధీ ఆలోచనలు ఉండటం కాంగ్రెస్ పార్టీకి శాపంగా పరిణమిస్తోంది. అలాగే పార్లమెంట్ సమావేశాల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోతోంది. ప్రజల సమస్యలపై చర్చకు అవకాశం లేకుండా పోతోంది. దీనికి ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌దే బాధ్యత అని చెప్పక తప్పదు.

## నిజాంను నిగ్గదీసిన కవి దాశరథి

**వరంగల్,జూలై21(జై భీమ్ న్యూస్):**

నిజాం అరాచకాలకు నిలదీసిన కవి దాశరథి కృష్ణమాచార్య. ఓ నిజాం పిశాచమా అంటూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. దాశరథి కృష్ణమాచార్య ఉమ్మడి వరంగల్ జిల్లా మానుకోట తాలూకా చిన్నగూడూరు గ్రామంలో జూలై 22, 1925న జన్మించాడు. వెంకటమ్మ, వెంకటాచార్యులు ఆయన తల్లిదండ్రులు. తల్లి నుండి మానవత్వం, తండ్రి నుండి పాండిత్యం అతనికి చిన్ననాటి నుంచే ఒంటబట్టాయి...'ఓ నిజాము పిశాచమా! కానరాడు..నిన్ను బోలిన రాజు మాకెన్నడేని..తీగలను తెంపి అగ్నిలోకి దింపినావు.. నా తెలంగాణ కోటి రత్నాల వీణ.. ఈ పద్యం వినని, తెలియని తెలంగాణావారుండరు. ఒక్కోసారి అన్పిస్తుంది ఇలాంటి పద్యాలే కవులు రాయకపోతే తెలంగాణ ప్రాంతీయ స్పృహ అందరిలో పుట్టేదా? అని. అటువంటి పద్యాలు, వచనాలు ఎన్నో ఈనేలన పురుడు పోసుకున్నాయి. మానులై ఎన్నో విజయాలూ అందించుటలో సహకరించాయి. అలాంటి ఉద్యమ సాహిత్యం, అభ్యుదయ సాహిత్యంలో తెలంగాణా అనగానే సాధారణంగా గుర్తొచ్చే కవి దాశరథి కృష్ణమాచార్యులు.నిజాం నిరంకుశ పాలనను, భూస్వామ్య వ్యవస్థను, పెట్టుబడిదారి వ్యవస్థను, అన్యాయం, అధర్మం ఉన్న ప్రతి చోటా కవితాశక్తి ధిరోదాత్తుడై కనిపించినవాడు దాశరథి. ఆయనలోని కవితాధార ఎందరో పీడించేవారిని గజగజ వణికించింది. అది అగ్నిధారై ప్రవహించింది. రుద్రవీణై వినిపించింది. అమృతాభిషేకం కురిపించి కవితా పుష్పకంలో వికసించింది.

# విజయోత్సవ వేళ పార్లమెంట్ సమావేశాలు

**ఉగ్రవాదం,నక్సలిజం నుంచి విముక్తి**
**ఆపరేషన్ సిందూర్‌తో పాక్ ఉగ్రమూకల ధ్వంసం**
**మైన సైనిక శక్తిని ప్రపంచం గుర్తించింది**
**అంతరిక్షంలో త్రివరణ పతాకం ఎగరేసిన శుభాంశు శుక్లా**
**పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,జూలై21(జై భీమ్ న్యూస్):**

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారతదేశం ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను ఎదుర్కొంటోందని ప్రధాని మోడీ అన్నారు. నేడు నక్సలిజం, మావోయిజం ప్రభావం వేగంగా తగ్గుతోందని చెప్పారు. దేశ భద్రతా దళాలు ఉత్సాహంతో విజయం వైపు పయనిస్తున్నాయని, వందలాది జిల్లాలు నక్సలిజం ప్రభావం నుంచి విముక్తి పొందాయని ఆయన తెలిపారు. గతంలో రెడ్ కారిడార్‌గా పిలిచే ప్రాంతాలు ఇప్పుడు గ్రీన్ జోన్‌లుగా మారుతున్నాయని, ఇది దేశ ఉజ్వల భవిష్యత్తుకు నిదర్శనమని ఆయన అన్నారు. బాంబులు, తుపాకుల ముందు భారత రాజ్యాంగం విజయం సాధిస్తోందని ఆయన ఉద్ఘాటించారు. దేశ భద్రత, సైనిక శక్తి, ఆర్థిక వ్యవస్థ, సైన్స్ అండ్ టెక్నాలజీ, వ్యవసాయ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి ఆయన మాట్లాడారు. పార్లమెట్ సమావేశాలను పురస్కరించుకుని ఆయన పార్లమెంట్ ముందు మీడియాతో మాట్లాడారు. వర్షాకాలం సమావేశాలకు మీ అందరికీ స్వాగతం అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. ఈ సమావేశం దేశానికి గర్వకారణమైన విజయోత్సవంగా ఆయన అభివర్ణించారు. మోదీ తన ప్రసంగంలో దేశం ఎదుర్కొంటున్న హింసాత్మక ఘటనల గురించి మాట్లాడారు. ప్రధాని మోదీ భారత సైనిక శక్తి గురించి మాట్లాడుతూ, దేశం సైనిక రంగంలో గొప్ప పురోగతి సాధిస్తోందని తెలిపారు. సైనిక రంగంలో పరిశోధన, తయారీ, మేక్ ఇన్ ఇండియా ఆయుధాల ఉత్పత్తి బలపడుతోందన్నారు. ఇది యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం 100 శాతం లక్ష్యాలను సాధించిందని, కేవలం 22 నిమిషాల్లోనే శుత్రువుల ఇళ్లలోకి వెళ్లి వారి స్థావరాలను నాశనం చేసిందని పేర్కొన్నారు. ఈ విజయం దేశానికి గర్వకారణమని మోదీ అన్నారు. సైన్స్, టెక్నాలజీ రంగంలో భారతదేశం సాధిస్తున్న విజయాల గురించి మోదీ మాట్లాడారు. ఈ రంగంలో దేశం కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతోందని, అంతరిక్ష రంగంలో భారత్ కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత త్రివర్ణ పతాకం ఎగిరిన సందర్భాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ క్షణం దేశ ప్రజలందరికీ గర్వకారణమని, పార్లమెంట్ లోక్‌సభ, రాజ్యసభ రెండూ ఒకే సమయంలో ఈ విజయాన్ని కొనియాడాయని మోదీ అన్నారు. ఈ విజయాలు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో వాతావరణం చాలా బాగా అభివృద్ధి చెందుతోందన్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధిని కూడా ప్రస్తావించారు. ఈ ఏడాది వర్షాకాలం వ్యవసాయానికి అనుకూలంగా ఉందని, నీటి నిల్వలు గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు మూడు రెట్లు- పెరిగాయని తెలిపారు. ఇది రైతుల ఆర్థిక వ్యవస్థ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటు-ందని ఆయన చెప్పారు. ఈ అభివృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ వర్షాకాల సమావేశాన్ని ప్రధాని మోదీ జాతీయ గర్వంతో నిండిన విజయోత్సవ సమావేశంగా అభివర్ణించారు. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసి యాత్ర, 'ఆపరేషన్ సిందూర్ ' గురించి ప్రధాని ప్రస్తావించారు. ఆపరేషన్ సిందూర్‌లో మన దేశ సైనికుల సత్తా చూశాం. అందులో వందశాతం లక్ష్యాలను సాధించాం. కచ్చితమైన లక్ష్యంతో కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం. ఈ ఆపరేషన్‌తో మేడిన్ ఇండియా సైనిక సామర్థ్యం, గొప్పతనం ఏంటో ప్రపంచం చూసింది. ఈ మధ్య కాలంలో నేను ఎవరిని కలిసినా మేడిన్ ఇండియా ఆయుధాల గురించే మాట్లాడు తున్నారు. మన ఆయుధాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరుగుతోంది దేశ ప్రగతి కోసం అందరూ కలిసి నడవాల్సిన సమయమిది. ఉగ్రవాదం, నక్సలిజాన్ని తుదముట్టించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మోదీ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌పై మన ఎంపీలు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో పర్యటించి వివరించారని ప్రధాని గుర్తు చేశారు. పాక్ దుష్ట చర్యలను అంతర్జాతీయ సమాజం ముందు ఎండగట్టారని అన్నారు. తుపాకులు, బాంబుల ముందు మన రాజ్యాంగం బలంగా నిలబడిందని తెలిపారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ విజయాన్ని వేడుక చేసుకోవాలన్నారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఐక్యత చాలా అవసరమని.. ఎంపీలు, రాజకీయ పార్టీలకు పిలుపునిచ్చారు. ఈ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు దేశానికి చాలా గర్వకారణంగా నిలవబోతున్నాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో మన మువ్వన్నెల జెండా ఎగరడం దేశ ప్రజలందరికీ గర్వకారణం. అంతరిక్ష యాత్రలో ఇదో ప్రేరణ. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తుందని మోదీ ప్రశంసించారు. దేశవ్యాప్తంగా వర్షాలు బాగా కురుస్తున్నాయని, ఇది రైతులకు లాభదాయకమని ప్రధాని ఆనందం వ్యక్తం చేశారు. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధార పడ్డాయని తెలిపారు. ఈసారి పడిన వర్షాలు వ్యవసాయానికి ఊతమిస్తాయి. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధారపడి ఉన్నాయి. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. అంతరిక్షంలో కొత్త చరిత్ర సృష్టించామని.. ఐఎస్ఎస్ లో మువ్వన్నెల జెండా ఎగరడం దేశ ప్రజలకు గర్వకారణం అని అన్నారు. భారత సైనిక పాటవాలను ప్రపంచ దేశాలు ప్రత్యక్షంగా చూసాయి. పహల్గాం ఊచకోతను చూసి ప్రపంచ దేశాలు నివ్వెరపోయాయని, పాక్ నిజస్వరూపాన్ని ఎంపీల బృందం ప్రపంచ దేశాలకు వివరించిందన్నారు. పార్టీలకు అతీతంగా పలు పార్టీలు, పలు రాష్ట్రాల ప్రతినిధులు దేశహితం కోసం పని చేశారు.. వివిధ దేశాల్లో పర్యటించి పాక్ ఉగ్రవాదంపై ఎంపీలు ప్రచారం చేసారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ది మూడో స్థానమని అన్నారు. 25 కోట్ల మందిని దారిద్య రేఖ నుంచి బయటకు తీసుకొచ్చామని మోడీ వ్యాఖ్యానించారు.




## లోక్‌సభలో గొంతు నొక్కారు

**మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు**
**ఏక పక్షంగా సమావేశాలు తీరు**
**విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపణ**

**న్యూఢిల్లీ,జూలై21(జై భీమ్ న్యూస్):**

లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న తనకు లోక్‌సభ సమావేశాల్లో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. పార్లమెంట్ సమావేశాల్లో అధికార పక్షం సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర రక్షణ మంత్రి, ప్రభుత్వం లోని ఇతర మంత్రులకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చి.. తనకు మాత్రం అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా లోక్‌సభలో మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ.. వారు ఈ విధంగా చేయడం ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. లోక్‌సభలో చర్చలు మొదలవగానే ప్రధాని మోదీ అక్కడినుంచి వెళ్లిపోయారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విషయాల్లో తమకు అనుకూలంగా ఉండే కొత్త విధానాలను సృష్టించుకుంటోందని దుయ్యబట్టారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. లోక్‌సభ, రాజ్యసభ సమావేశమయిన అనంతరం ఆపరేషన్ సిందూర్'తో పాటు- పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్‌సభ లో విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష ఎంపీలు నిరసనను విరమించాలని సభాపతి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ వారు వినిపించుకోకపోవడంతో సభను కొంతసేపు వాయిదా వేశారు. రాజ్యసభలో చర్చలు కొనసాగాయి. ఈ సందర్భంగా లోక్ సభలో తీవ్ర గందరగోళం కొనసాగింది. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు కాంగ్రెస్ పార్టీ ఎంపీలు డిమాండ్ చేశారు. అలాగే, వాయిదా తీర్మానాలపై చర్చించాలని కోరారు. దానికి స్పీకర్ ఒప్పుకోకపోవడంతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్షాలు లోక్ సభలో నిరసన వ్యక్తం చేశాయి. దీంతో రెండుసార్లు లోక్ సభ వాయిదా పడింది. ఈ సందర్భంగా లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. లోక్ సభలో విపక్షాలకు కూడా మాట్లాడ టానికి అవకాశం ఉండాలి అని డిమాండ్ చేశారు. సభలో నేను రెండు విషయాలు చెప్పాలనుకున్నాను.. రక్షణ మంత్రి, ఇతరులు మాట్లాడతారు.. కానీ, విపక్ష నేతగా నాకు అవకాశం ఇవ్వలేదని మండిపడ్డారు. మరోవైపు, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు సిద్ధమా అని సవాల్ చేసారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ పై చర్చకు సిద్ధంగా ఉంటే, సభలో మాట్లాడటానికి మాకెందుకు అవకాశం ఇవ్వలేదు అని ప్రశ్నించింది. విపక్ష నేతగా రాహుల్‌కు అవకాశం ఇచ్చి ఉండాల్సింది అని పేర్కొన్నారు. చర్చ జరపడానికి సిద్ధంగా ఉంటే విపక్షాల గొంతు ఎందుకు నొక్కుతున్నారని ప్రియాంక గాంధీ అడిగారు.



## ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలి

**ట్రంప్ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలి**
**రాజ్యసభలో విపక్షనేత ఖర్గే డిమాండ్**

**న్యూఢిల్లీ,జూలై21(జై భీమ్ న్యూస్):**

వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభల కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఇటీవలి భారత్-పాకిస్తాన్ సంఘర్షణ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన శాంతి ఒప్పందం వాదనలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏప్రిల్ 22న జరిగిన పెహల్గామ్ దాడి గురించి మాట్లాడుతూ, ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడి జరిగి నెలలు గడిచినా, ఆ ఉగ్రవాదులను ఇప్పటి వరకు పట్టుకోలేదు, వారి గురించి సమాచారం కూడా లేదన్నారు. మా పార్టీ మాత్రమే కాదు, అన్ని పార్టీలు దేశాన్ని బలోపేతం చేయడానికి, సైన్యానికి ధైర్యం నింపడానికి మద్దతు ఇస్తున్నట్లు- తెలిపారు. కానీ, ఇప్పుడు అసలు పెహల్గామ్ దాడి జరిగిన దాని గురించి స్పష్టమైన సమాచారం కావాలని ఖర్గే డిమాండ్ చేశారు. ఇం-టె-లిజెన్స్ విషయంలో లోపం జరిగిందని లెఫ్టినెంట్ గవర్నర్ చెప్పారు. ఆ క్రమంలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రభుత్వం ప్రపంచానికి, భారత ప్రజలకు చెప్పింది. కానీ, ఆ తర్వాత ఏమైంది, ఏం జరిగిందో సమాచారం ఇవ్వాలని ఖర్గే కోరారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత్-పాకిస్తాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందని 24 సార్లు పేర్కొన్నారని ఖర్గే గుర్తు చేశారు. ట్రంప్ ఈ విషయాన్ని ఎందుకు చెబుతున్నారు? శాంతి ఒప్పందం జరిగిందా? ఒకవేళ జరిగితే, దాని వివరాలు ఏంటి? ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలన్నారు. దేశ ప్రజలకు, పార్లమెంటుకు సమాచారం అందించడం ప్రభుత్వం బాధ్యత అని ఈ సందర్భంగా ఖర్గే గుర్తు చేశారు. ఈ దాడి వెనుక ఉన్న ఉగ్రవాదులను పట్టుకోవడంలో జాప్యం జరగడం, ఇం-టె-లిజెన్స్ వైఫల్యం గురించి ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. మన సైన్యం ధైర్యంగా పోరాడుతోంది. కానీ, ఇటు-వంటి సంఘటనలు మన భద్రతా వ్యవస్థలోని లోపాలను బయటపెడుతున్నాయి. ప్రభుత్వం ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా ప్రభుత్వం మాట్లాడేందుకు సిద్ధంగా ఉందని, అన్ని వివరాలనూ దేశ ప్రజలకు తెలియజేస్తామని బీజేపీ నేత, రాజ్యసభలో లీడర్ ఆఫ్ ది హౌస్ జేపీ నడ్డా స్పష్టం చేశారు. అయితే ప్రభుత్వం ఈ ప్రశ్నలకు ఎలా సమాధానం ఇస్తుంది, ఏంటనేది ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.



# ఇంట్లో ఉరి వేసుకొని విద్యార్థిని ఆత్మహత్య



**హైద్రాబాద్, జై భీమ్ న్యూస్**

సిద్ధిపేట జిల్లాలోని చిన్న కోడూరు మండలంలో సోమవారం విషాదం చోటు చేసుకుంది. ఓ విద్యార్థిని ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికుల వివరాల ప్రకారం.. ఎల్లమ్మ జాలు గ్రామానికి చెందిన దానబోయిన రాజు - లక్ష్మీలు చిన్నకోడూరులో నివాసం ఉంటున్నారు. వీరికి కూతుళ్లు అర్చన, అఖిల(18), కుమారుడు ఉన్నారు. సోమవారం తల్లిదండ్రులు పొలం వద్దకు వెళ్లగా.. అఖిల ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# నాయిని జన్మదిన శుభసందర్భంగా సేవా కార్యక్రమం






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రజాబాంధవుడు - జనం మనసులు గెలుచుకున్న ప్రజా నాయకుడు నాయిని రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా చైతన్యం పరచిన కాంగ్రెస్ నాయకురాలు గుంటి స్వప్న. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు, ప్రజాహిత శరణు, నిరంతరం ప్రజల పక్షాన నిలిచే నాయకుడు నాయిని రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని ఒక వేడుకలా కాక, ఒక చైతన్యంగా మార్చిన గుంటి స్వప్న, ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె అనాథ విద్యార్థుల కోసం ఉచితంగా స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తూ మానవతా విలువలను చాటి చెప్పారు. విద్యకు అండగా నిలిచే ఈ వినూత్న కార్యక్రమం విద్యార్థులలో ఆనందాన్ని నింపింది. తన పుట్టినరోజును ఘనంగా కాక, గొప్పగా సేవా దృక్పథంతో జరుపుకోవాలని నాయిని ప్రేరణగా నిలవగా ఆ ఆశయాన్ని స్పూర్తిగా తీసుకున్న గుంటి స్వప్న, తమ కృషి ద్వారా బాలలకు చిరునవ్వులు చేకూర్చారు.


# ఆదిత్య సిఎన్ జి గ్యాస్ స్టేషన్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మడికొండ హైదరాబాద్ హైవే లో గల ఆదిత్య నూతన సి.ఎన్.జి గ్యాస్ స్టేషన్ ను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణాల, పౌర సంబంధాల శాఖ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సహచర ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దొంతి మాధవ రెడ్డి, కేఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధా రాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే నాయిని జన్మదిన వేడుక





**హన్మకొండ, జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలువల కార్తీక్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి 58వ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అలువల కార్తీక్ మాట్లాడుతూ నాయిని రాజేందర్ జన్మదిన సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల విద్యార్థుల మధ్యలో ఎమ్మెల్యే చిత్రపటానికి పెట్టుకుని కేక్ కటింగ్ నిర్వహించడం జరిగింది భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలతోటి వర్ధిల్లుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని ఇంకింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆ దేవుని కోరుకుంటూ రాబోయే రోజులలో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టి జిల్లా ప్రజల ఆశీర్వాదం ఉంది ఎల్లకాలం ప్రజా క్షేత్రంలో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటి స్వప్న గజ్జల మల్లేశం ఓర్సు రాజేందర్ సురాసి క్రిష్ణ, సోల్తి కిరణ్ కుమార్ గౌడ్ హనుమకొండ జిల్లా చిరు బ్యారేస్తుల చైర్మన్ మమ్మద్ కుర్షిత్ పాషా కేయూ జేఏసీ నాయకులు మంద వీరస్వామి కాకతీయ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థులు మట్టెల కుమారస్వామి మమ్మద్ పాషా యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు భీమ వినయ్ కుమార్, సౌరం రాహుల్, వర్ధన్, ఆజాద్ జూని మహమ్మద్ ఫయాజ్, కరణ్, జూని, అల్వాల రుత్విక్, అల్వల ఋగ్వేద్, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పింగిళిలో ఈ నెల 24న అతిథి అధ్యాపకుల నియామకం



ప్రొఫెసర్ చంద్రమౌళి




**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్**

పింగిళి ప్రభుత్వ మహిళ (డిగ్రీ, పీజీ) కళాశాల (అటానమస్) వడ్డేపల్లి నందు 2025-26 విద్యా సంవత్సరంనకు గాను వివిధ సబ్జెక్టులలో అతిథి ఆధ్యాపక నియామకం 24.07.2025 గురువారం రోజున 11.00 గంటలకు అతిథి ఆధ్యాపకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలియజేశారు. పింగిళి ప్రభుత్వ మహిళ కళాశాలలో బయోటెక్నాలజీలో ఒకటి, స్టాటిస్టిక్స్ లో ఒకటి. అప్లైడ్ న్యూట్రిషన్లో ఒకటి, బిసిఏ లో ఒకటి, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్లో రెండు (2), డాటా సైన్స్ లో ఒకటి, ఇంగ్లీష్ లో ఒకటి, మాథమాటిక్స్ లో ఒకటి, బిబిఏ రిటైల్ లో ఒకటి,మరియు మైక్రో బయాలజీ లోగల ఒక ఖాళీలకు తాత్కాలికంగా అతిధి ఆధ్యాపకుల నియామకం కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని తెలిపినాడు. ఆసక్తి కలిగి ఉన్న అభ్యర్థులు సంబంధిత జీరాక్స్ సర్టిఫికెట్లతో అప్లికేషన్ లేదా బయోడేటా ను 23.7.2025 సాయంత్రం 4.00 గంటలలోపు వచ్చి కళాశాలలో అందజేయగలరు. నియామకం కొరకు జరిగే ఇంటర్వ్యూల కు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో 24.07.2025 ఉదయం 11.00 గంటలకు హాజరు కాగలరు.

**నియామక అర్హతలు..**

సంబంధిత పోస్ట్ గ్రాడ్యుయేషన్ సబ్జెక్టులలో 55% మార్కులు, ఎస్సీ ఎస్టీ లకు 50 శాతం మార్కులతో పాటు పీహెచ్డీ, నెట్, స్లేట్ అర్హతతో పాటు సర్వీస్ సీనియారిటీ ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అనుభవం, అర్హతలను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును. అర్హత కలిగియున్న అభ్యర్థులు లభించినప్పుడు పోస్ట్ గ్రాడ్యుయేషన్ మార్కుల ఆధారంగా ఎంపిక జరుగుతుంది. అర్హత, ఆసక్తి కల అభ్యర్థులు 24-7-2025 తారీకున ఉదయం 11.00 గంటలలోపు కళాశాలకు రావాల్సిందిగా ప్రిన్సిపాల్ కోరారు.

# ఎస్డిడీ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నాయని జన్మదిన వేడుకలు






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఎస్.డి.డి కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నల్లాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. 58వ డివిజన్ వడ్డేపల్లి పరిధిలోని శ్యామల దుర్గా దాస్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నల్లాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఎస్.డి.డి కాలనీ కమ్యూనిటీ పార్కులలో కేక్ కట్ ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించినారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నల్లాని శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సారథ్యంలో నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి కోసం పరితపిస్తూ నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ వరంగల్ పశ్చిమ అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ప్రజల సమస్యలపై స్పందిస్తున్న తీరు మనందరినీ ప్రేరేపిస్తోంది అని అభివృద్ధితోపాటు సేవ,సామాజిక, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణం అన్నారు. భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని డాక్టర్ నల్లాని శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్.డి.డి కాలనీ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు పోన్నోజు వీర బ్రహ్మాచారి, ఎస్.డి.డి కాలనీ కార్యదర్శి రొయ్యల సత్యం, ఎస్.డి.డి కాలనీ ఉపాధ్యక్షుడు తక్కలపల్లి శంకరాచారి, కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు కటకం శివప్రసాద్, నల్ల ప్రసాద్, రాంపల్లి రాజప్రభు, బాపురావు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పోరాటం

**గుంటూరు,జూలై21(జై భీమ్ న్యూస్):**

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఆగస్ట్ 5న రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేపడు తున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు ప్రకటించారు. సోమవారం గుంటూరు సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో బాబూరావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ వినియోగదారులు లబో దిబో అంటుంటే, వీటివల్ల పారదర్శకత ఏర్పడుతుందని ప్రభుత్వం అధికారులతో అసత్య ప్రకటనలు చేయిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మండిపడ్డారు. ధైర్యం ఉంటే ముఖ్యమంత్రి మంత్రులు అవి కరెక్టే అని చెప్పాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు- వల్ల రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో చిరు వ్యాపారులకు రెండు మూడు రెట్లు- విద్యుత్ బిల్లులు పెరిగాయని, వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులను అడుగుతుంటే మాకు సంబంధం లేదని... అవి ఆదా నీ స్మార్ట్ మీటర్లని చెబుతున్నారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని నారా లోకేష్ పిలుపునివ్వటం, టిడిపి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హైకోర్టులో పిల్ వేయడం వాస్తవాలు కావా? అని ప్రశ్నించారు. నాడు తప్పు అయ్యింది అధికారంలోకి రాగానే ఒప్పు ఎలా అయిందని ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. పాత మీటర్లకు...స్మార్ట్ మీటర్లకు బిల్లులో వ్యత్యాసం రాదని చెబుతున్న ప్రభుత్వం రు.25వేల కోట్లు- వెచ్చించి స్మార్ట్ మీటర్లు ఎందుకు బిగించాలని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లు ప్రజల పాలిట ఉరితాళ్ళని అన్నారు. వీటికి అయ్యే ఖర్చును కూడా వినియోగదారుల నుంచి 93 నెలల వాయిదాలలో భవిష్యత్తులో వసూలు చేస్తారని చెప్పారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గత ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను బహిర్గతం చేయాలని, ఇప్పటికిప్పుడే విద్యుత్ బారాలను ఉపసంహరించుకోవాలని, అఖిలపక్షం సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచమని అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ఇప్పటికే రు.15485 కోట్లు- భారం మోపారు అన్నారు. ముందు కార్యాలయాలకె స్మార్ట్ మీటర్లు బిగిస్తామన్నారని తర్వాత చిరు వ్యాపారులకు బిగించారని ఇప్పుడు నివాస గఅహాలకు బిగిస్తున్నారని తెలిపారు. స్మార్ట్ మీటర్లు, అదనపు చార్జీలకు వ్యతిరేకంగా ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యుత్ కార్యాలయాల వద్ద ప్రజా వేదిక ఆధ్వర్యంలో నిరసనలు చేపడుతున్నట్లు- తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, నగర కార్యదర్శి కే నళినీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, ఎన్.భావనారాయణ, ఈమని అప్పారావు, ఎం. రవి, బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీల క్లస్టర్ల వారిగా సన్నాహక సమావేశం నిర్వహణ





**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారు**
**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

పర్వతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రాజేశ్వర్ రావు అధ్యక్షతన సీనియర్ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీల క్లస్టర్ల వారిగా సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి. ఈ సమావేశంలో ఎర్రబెల్లి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారు! ప్రజల్లో మార్పు వచ్చింది మోసపోయాం అని వారు తెలుసుకున్నారు. కష్టపడే ప్రతీ కార్యకర్తకి తగిన గుర్తింపు ఉంటుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిక హెచ్చరిక వారం రోజుల్లో రైతులకి సాగునీరు ఇవ్వకపోతే పాదయాత్ర చేదాం ముఖ్యమంత్రి రేవంత్ ఇంటి ముట్టడి చేస్తాం. కొందరు నేను నీళ్ల కోసం పాదయాత్ర చేస్తే చిల్లర మాటలు మాట్లాడుతున్నారు అది వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నా... గతంలో ఈ నీళ్ల కోసమే కదా నేను మహారాష్ట్రా లో బాబ్లీ ప్రాజెక్ట్ విషయంలో లాటి దెబ్బలు తిన్నది, వర్ధన్నపేట కి నీళ్ళకోసం కష్టపడ్డది నేను. తెలంగాణలో ఒక పెద్ద బ్లాక్మెయిల్ చేతిలో ప్రభుత్వం నడవటం చాలా బాధాకరమైన విషయం. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం "రైతు భరోసా" నిధులు విడుదల చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారు. రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుంది.. సరైన పాలన లేదన్నారు. కేసిఆర్ దూరదృష్టితో రైతులు సుభిక్షంగా ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే..!! పార్టీ క్యాడర్ , యూత్ సోషల్ మీడియా నాయకులు ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలి..!!నమ్ముకున్న నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజలు , నిరుద్యోగ విద్యార్థులు, ఎన్నికల కోసం వేచి చూస్తున్నారు. ప్రజలు రేవంత్ రెడ్డి పాలనలో చాలా అసమ్మతితో ఉన్నారని వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 80% బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతామన్నారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యూత్ %ఉ% సోషల్ మీడియా నాయకుల సమావేశం ఏర్పాటు చేసి అందరూ కలసి గట్టిగా కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను తిప్పి కొట్టే విధంగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల గ్రామ నాయకులు, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ

**సీఎం రేవంత్ రెడ్డి**
**భారీ వర్షాల వల్ల ఏ ప్రమాదం జరగకుండా చూడాలి**
**పిడుగుపాటు వల్ల మానవ, పశువు ప్రాణ నష్టం కల్గకుండా చర్యలు**
**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు**
**ఎరువుల డీలర్ల దగ్గర ఉన్న స్టాక్ వివరాలు నోటీస్ బోర్డు పై నమోదు చేయాలి**
**నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ**
**వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు**
**వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రేషన్ కార్డుల పంపిణీ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రేషన్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి , వాకాటి శ్రీహరి, సీతక్క, శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత ఏడాది ఖమ్మం జిల్లాలో మూడు గంటల వ్యవధిలో 39 సెంటీ మీటర్ల భారీ వర్షం పడిందని, ప్రస్తుతం కూడా అటువంటి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ కలెక్టర్ లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ సాగు పనులు సజావుగా జరిగేందుకు అవసరమైన ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడం, నీటిపారుదల శాఖ ద్వారా రైతులకు సాగునీరు విడుదల పై కలెక్టర్ దృష్టి సారించాలని అన్నారు. జూలై 21 వరకు మన రాష్ట్రంలో దాదాపు 20 శాతం లోటు వర్షపాతం నమోదైందని, గత 3 రోజులుగా వర్షాలు ఎక్కువ కురుస్తున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అప్రమత్తం చేయాలని, జిహెచ్ఎంసి పరిధిలో హైదరా ఆధ్వర్యంలో 150 బృందాలను సిద్దం చేశామని అన్నారు. నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణాలు సంభవిస్తున్నాయని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని వర్షాలు వచ్చినప్పుడు చెట్ల కింద స్తంభాల దగ్గర ఉండకుండా చూడాలని అన్నారు. పిడుగు పాటుతో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని, దీనికోసం పోలీసు అధికారులు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు. వర్షాకాలంలో వచ్చే అంటూ రోగాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ముఖ్యంగా ఐటీడీఏ గిరిజన ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని అన్నారు. నీటి నిల్వ లేకుండా చూడాలని, ఎక్కడైనా వర్షపు నీరు నిల్వ ఉంటే అక్కడ ఆయిల్ బాల్స్ వంటివి స్థానిక సంస్థల ద్వారా వేయాలని అన్నారు. డ్రైయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా పరిధిలో ఉన్న ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయి తనిఖీలు అధికంగా నిర్వహించాలని, ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసి పనితీరు పర్యవేక్షించాలని అన్నారు. అత్యవసర సమయంలో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు నిధులు కూడా అందుబాటులో పెట్టడం జరుగుతుందని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మన ప్రాజెక్టులలో నీరు నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత సంవత్సరం మన రాష్ట్రంలో దేశంలోనే అత్యధికంగా రెండు కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వారి ఉత్పత్తి చేశామని అన్నారు. గోదావరి బేసిన్ లో ప్రాజెక్టులలో నీరు తక్కువగా ఉందని, ఇక్కడ నీరు వృధాగా పోకుండా ప్రాజెక్టులలో ఎప్పటికప్పుడు నింపాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల స్టాక్ ఎంత అందుబాటులో ఉందో కలెక్టర్ రెగ్యులర్ గా ప్రకటనలు విడుదల చేయాలని, ప్రతి ఎరువుల షాప్ వద్ద స్టాక్ వివరాలు నోటీసు బోర్డులు పెట్టాలని, ఇద్దరూ పోలీస్ అధికారులను నియంత్రణకు పెట్టాలని అన్నారు. ఎరువుల లభ్యత పై అసత్య ప్రచారాలను గట్టిగా తిప్పి కొట్టాలని సీఎం పేర్కొన్నారు. రైతులకు సకాలంలో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని, రైతులు ముందస్తుగా ఎరువుల స్టాక్ పెట్టుకోకుండా అవగాహన కలిగించాలని అన్నారు. 20 నుంచి 25 శాతం ఎరువులు వ్యవసాయ అవసరాల కోసం కాకుండా ఇతర అంశాలకు, డీజిల్ వాహనాలలో పొగ తగ్గించేందుకు సబ్సిడీ ఎరువులు వినియోగిస్తున్నట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారని సీఎం అన్నారు. రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉంటూ సబ్సిడీ ఎరువులు దారి మళ్ళించకుండా చూడాలని అన్నారు. వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అంశాలకు యూరియా వినియోగిస్తే కఠినంగా వ్యవహరించాలని క్రిమినల్ కేసుల నమోదు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఎరువుల అంశంలో ఫిర్యాదులను నమోదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ జిల్లాలలో ప్రచారం చేయాలని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా దాదాపు 7 లక్షల రేషన్ కార్డులను ,31 లక్షల లబ్ధిదారులతో మంజూరు చేసామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 96 లక్షల 96 వేల రేషన్ కార్డులు ఉన్నాయని, 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులు రేషన్ కార్డు ఉపయోగిస్తున్నారని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఉన్నప్పుడు ప్రజలు ఎక్కువ పట్టించుకోలేదని బ్లాక్ మార్కెట్లో పోయేదని, ప్రస్తుతం సన్న బియ్యం సరఫరా చేయడంతో చాలా డిమాండ్ వచ్చిందని, ప్రజలు తప్పనిసరిగా రేషన్ తీసుకుంటున్నారని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు మండల కేంద్రాలలో అధికారికంగా రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, వీటిలో తప్పనిసరిగా స్థానిక ఎమ్మెల్యేలు, కలెక్టర్ పాల్గొనేలా చూడాలని సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఒక చోట ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ఒక చోట పాల్గొనేలా కలెక్టర్ కోఆర్డినేట్ చేసుకోవాలని సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆర్డిఓ స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ కిందిస్థాయి సిబ్బంది అధికారులు ప్రజలను కలెక్టర్ అప్రమత్తం చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డిఎంహెచ్ఓ అప్పయ్య, డిఏఓ రవీందర్ సింగ్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**నాయిని జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు**






వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళీ దేవస్థానాన్ని వరంగల్ పశ్చిమ నియెజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తన జన్మదినంను పురస్కరించుకొని కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆలయ చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరిరామేశ్వర్రావు, నార్ల సుగుణ, గాండ్ల స్రవంతి, ఓరుగంటి పూర్ణచందర్, పాలడుగల ఆంజనేయులు, బింగి సతీష్ ఈఓ శేషుభారతి, ప్రధానార్ధకులు భద్రకాళి శేషు, వేదపండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే జన్మదినం సందర్భముగా ప్రత్యేక నిర్వహింపజేశారు. పూజానంతరం అరకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం 11వ డివిజన్ కార్పోరేటర్ దేవరకొండ విజయలక్ష్మిసురేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే 59వ జన్మదినమును పురస్కరించుకొని దేవాలయ ప్రాంగణంలో ధర్మకర్తలు, ఈ.ఓ మరియు అర్చకులు 59 మొక్కలు నాటుట జరిగింది.

# వాట్సాప్‌లో ఈ మేసేజ్ వస్తే జాగ్రత్త..!

**వణుకుపుట్టిస్తున్న కొత్త ఆన్‌లైన్ స్కామ్..**




హైదరాబాద్ జై భీమ్ న్యూస్

డిజిటల్ యుగం విపరీతంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో ఆన్‌లైన్ మోసాలు కూడా అంతే రేంజ్‌లో జరుగుతున్నాయి. ఇప్పటికే చాలా సైబర్ మోసగాళ్ల బారినపడి భారీగా నష్టపోయారు. ఇప్పటికే ఉన్న సైబర్ మోసాలు సరిపోవంటూ.. తాజాగా మరో కొత్త ఆన్‌లైన్ స్కామ్ వెలుగులోకి వచ్చింది. దేశవ్యాప్తంగా ఇది వేగంగా విస్తరిస్తోంది. దాని గురించి తెలుసుకోని.. దాని బారిన పడకుండా ఉండాలంటే ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.. అంతకంటే ముందు అసలు ఆ స్కామ్ ఏంటో చూద్దాం.. నిందితులు టెలిగ్రామ్ బాట్ ద్వారా ఫోన్ నంబర్లు సేకరిస్తారు. ఆ తర్వాత వాట్సాప్ ద్వారా నకిలీ ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్ ( ఏపీకే) ఫైల్‌లను పంపడం ద్వారా బాధితులను మోసం చేస్తున్నారు. మొబైల్ అప్లికేషన్‌లను ఇన్‌స్టాల్ చేయడానికి ఈ ఏపీకే ఫైల్‌లను ఉపయోగిస్తారు. ఆ తర్వాత బ్యాంక్ ఖాతా నుంచి డబ్బు దొంగిలిస్తారు. మనకు తెలియకుండానే మన బ్యాంక్ ఖాతా ఖాళీ అయిపోతుంది. వీటి నుంచి మనల్ని మనం ఎలా రక్షించుకోవాలి? వాట్సాప్‌కు ఏపీకే ఫైల్స్ వస్తే వాటిని ఓపెన్ చేయకండి. తెలియని సైట్ల నుంచి యాప్‌లను ఎప్పుడూ డౌన్‌లోడ్ చేయవద్దు, మీ స్మార్ట్‌ఫోన్‌ను క్రమం తప్పకుండా రీస్టార్ట్ చేస్తూ ఉండండి. ఇది ఏవైనా హానికరమైన ప్రక్రియలను ఆపడానికి, మీ పరికరం సజావుగా పనిచేయడానికి సహాయపడుతుంది. మీ బ్యాంక్ ఖాతాలో ఏదైనా అనధికార లావాదేవీలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే, వెంటనే మీ బ్యాంకుకు నివేదించండి. మీరు ఏదైనా ఆన్‌లైన్ నేరం లేదా అనుమానాస్పద కార్యకలాపాలను చూసినట్లయితే, మీరు %ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీజ.ఱఅ% లోని నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌కు నివేదించవచ్చు. బాధితులు సహాయం కోసం 1930 కు కాల్ చేయవచ్చు. వారు సచార్‌సథి పోర్టల్ ద్వారా సైబర్ క్రైమ్ సెల్‌కు కూడా ఫిర్యాదు చేయవచ్చు, ఇది మీ కేసు పురోగతిని ట్రాక్ చేయడంలో మీకు సహాయపడుతుంది. మీ బ్యాంక్ అధికారిక వాట్సాప్ నంబర్ నుండి వస్తున్నట్లు చెప్పుకుంటూ మీకు సందేశాలు లేదా కాల్స్ వస్తే. నిర్ధారించడానికి ఎల్లప్పుడూ మీ బ్యాంక్‌ను వారి అధికారిక సంప్రదింపు వివరాలను ఉపయోగించి నేరుగా సంప్రదించండి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# రేషన్ కార్డులు నిరుపేద కుటుంబాలకు సంజీవని లాంటిది







**పదేళ్ల నిరీక్షణకి ప్రజా ప్రభుత్వం చరమగీతం**

**నాడు రేషన్ కార్డులు ఇచ్చింది నేడు మళ్లీ ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఎమ్మెల్యేగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది**

**రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే నాయిని**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుడిగా ఉన్నందుకు చాలా గర్వంగా ఉందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నూతనంగా 2469 మంది లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం అట్టడుగు వర్గాలకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.గతంలో ప్రవేశ పెట్టిన పథకాలు ఆరోగ్య శ్రీ,104,108, రేషన్ కార్డుల పంపిణీ,ఇందిరమ్మ ఇళ్లు వంటివి పేదలకు బాసటగా నిలిచాయని నేడు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,ఉచిత బస్సు ప్రయాణం,కొత్త రేషన్ కార్డుల మంజూరు,రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో రాని ఆలోచన విధానం ఈ రోజు సన్నబియ్యం పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం సరఫరా అవుతుందని చెప్పారు. ప్రభుత్వంపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నదని అన్నారు. ఆరు గ్యారెంటీలను దశల వారీగా అమలు చేస్తున్న కూడా ప్రతిపక్ష పార్టీ నేతలు అభివృద్ధి జరగటం లేదనడం సిగ్గుచేటు అని మండిపడ్డారు.పేదేళ్లలో ఒక్కరికి రేషన్ కార్డివ్వని అసమర్థులు నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తుంటే జిత్నించుకోలేక విమర్శిస్తున్నారని అన్నారు. శవాల మీద పేలాలు పెట్టి రాజకీయం చేస్తున్న పార్టీలకు మా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చెంపపెట్టులా ఉంటాయని దుయ్యబట్టారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు సంపాదించిన భూమిని కేటాయించినట్లు గుర్తు చేశారు. మీ హయాంలో పథకం అమలు జరగాలంటే కార్యకర్తలు, ఎమ్మెల్యే బంధువులకు తప్ప మరొకరికి ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజలు నమ్మకంతో మాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి చేస్తున్నామని రానున్న రోజుల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని అన్నారు. చిత్తశుద్ధితో పని చేయాలని నిత్యం ప్రజల తరఫున పోరాటం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సహాయ సహకారాలు ఉంటే మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు.పుట్టిన రోజు అయినప్పటికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రద్దు చేయడం సభబు కాదని కార్యక్రమాన్ని సాగించామని తెలిపారు. ఈ కార్యక్రమాంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## మృతుని ఆచూకీ తెలిస్తే కాజీపేట రైల్వే పోలీసులకి సమాచారం అందించండి

**కాజీపేట రైల్వే ఇన్స్పెక్టర్ నరేష్**





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

రైల్వే పోలీస్ స్టేషన్ కాజీపేట పరిధిలోగల వడ్డేపల్లి చెరువు రైల్వే బ్రిడ్జి దగ్గర నీటిలో గుర్తుతెలియని మగ వ్యక్తి, సుమారు 40 సంవత్సరాలు గుర్తుతెలియని రైలు బండి నుండి ప్రమాదవశాత్తు జారిపడి చెరువులో పడినట్లుగా గాని, మరి ఇతర కారణాల వలన గాని చనిపోయినట్లుగా ఉండి మృతుడు బ్లాక్ కలర్ జీన్స్ పాయింట్ బ్లాక్ బెల్ట్ ఆకుపచ్చ రంగు ఆఫ్ బనియన్ ధరించి ఉండి అతని కుడి చేతి పై హిందీలో రాధ అనే పచ్చబొట్టు కలదు కడుపుపై పుట్టుమచ్చ కలదు మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీ నందు భద్రపరచడం జరిగినది మృతుని ఆచూకీ తెలిసినచో జీఆర్పి కాజీపేట్ ఎస్ఐఆర్పి 8712658609, 9440027342కి తెలుపగలరని కాజీపేట రైల్వే ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపారు.

## భీమా ఫౌండేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధి చిన్నారులకు బ్లడ్ డొనేషన్



**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

మాధవరంకలాన్ గ్రామంలో బ్లెడ్ డొనేషన్ నిర్వహించడం జరిగింది చిన్నారులకు బ్లడ్ డొనేషన్ చేయడం ద్వారా వారి ముఖంలో చిరునవ్వులు చూసిన వాళ్ళము అవుతామని ఒక రక్తపు బొట్టు ఒక చిన్నారి ప్రాణాన్ని నిలపెడుతున్నదని రక్తదానం చేయడం ద్వారా మనిషి శరీరం ఉతేజ్జంగా ఉంటుందని కార్యక్రమంలో పాల్గొన్న మాధవరం కలాన్ గ్రామ యూవతకు అదేవిందగా పరిసర గ్రామల యూవతకు పౌండేషన్ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉంద్రాతి రవి గంట సతీష్ కోనేటి నరసింహ నిమ్మల భరత్ తీగల రవీందర్ నోముల ఎల్లయ్య తోటకూరి పరుశరాములు ఉంట్రాతి శేఖర్ మానుపాటి వెంకట్ తీగల గోపి సుల్తాన్ వెంకన్న జేరిపోతుల నరేష్ తోటకూరి సిద్దు తీగల సైదులు జేరిపోతుల శంకర్ బండమీధి ఆంజనేయులు బండమీది రవి దాసరి శేఖర్ దాసరి శంకర్ కోనేటి మహేష్ దాసరి రమేష్ బొల్లం సైదమ్మ కూతాడి సాయిలు చెరకు సైదులు కప్పల వెంకన్న వేముల లక్ష్మణ్ మామిడి రాజశేఖర్ కోనేటి మహేష్ మాచర్ల భరత్ మనిమీద్దే రమేష్ నోముల యాదగిరి తదితరులు పాల్గొనడం జరిగింది.

## పేదలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

**పదిఏండ్ల నిరీక్షణకు తెరలి**

**కాంగ్రెస్ సర్కార్ ...ప్రజా పాలనతోనే సాధ్యం**

**ముదిరాజ్ సంఘం రాయపర్తి మండల అధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు**

**రాయపర్తి (జై భీమ్ న్యూస్)**

పాలకుర్తి శాసనసభ్యురాల హనుమాండ్ల యశస్విని రెడ్డి మరియు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో,పాల్గొన్న ముదిరాజ్ సంఘం రాయపర్తి మండల అధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు మరియు మండల బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామంలో 10 సంవత్సరాల నిరీక్షణకు తెరదించుతూ ఈరోజు అర్హులైన పేద ప్రజలకు గ్రామపంచాయతీ ఆవరణలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పాశం నరోత్తం రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు జీనుగు సోమిరెడ్డి, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వశపాక ఎల్లయ్య,డీలర్స్ ,వశపాక యాకయ్య,గడ్డం సోమనరసయ్య, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## డాక్టర్.బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని



**జనగామ (జై భీమ్ న్యూస్)**

జనగామ జిల్లా పాలకుర్తి మండలం,గూడూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆవిష్కరించారు. గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,యువత,పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ డాక్టర్.బీఆర్. అంబేద్కర్ గారు సమాజానికి దారి చూపిన మహానాయకులని,ఆయన కలలు కన్న సమాజం,సమానత్వంతో, న్యాయంతో కూడిన సమాజాన్ని ఏర్పాటు చేయడమే మన లక్ష్యమని,విద్య,స్వీయాభివృద్ధి, సమాన హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలవాలని,అంతేకాదు, పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చూపిన దిశలోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రతి వర్గానికీ సామాజిక న్యాయం లభించేలా చర్యలు తీసుకుంటున్నామని,అంబేద్కర్ గారి విగ్రహం గ్రామ యువతకు మార్గదర్శకంగా నిలవాలని,సమాజ సేవకు చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు.

## రాజమండ్రి జైలులో వసతుల లేమి

**విజయవాడ,జూలై21(జై భీమ్ న్యూస్):**

ఏపీ లిక్కర్ స్కాం కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. లిక్కర్ స్కాం కేసులో ఏ4గా మిథున్‌రెడ్డి ఉన్నారు. ఆగస్టు1వ తేదీ వరకు రిమాండ్ విధించింది. దీంతో రాజమండ్రి సెంట్రల్ జైలుకు మిథున్‌రెడ్డిని తరలించారు. అయితే జైల్లో వసతులు కల్పించాలని మిథున్‌రెడ్డి వేసిన పిటిషన్‌పై ఏసీబీ కోర్టులో సోమవారం విచారణ జరిగింది. నోటీసు తీసుకోవటం లేదని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి దృష్టికి మిథున్‌రెడ్డి న్యాయవాదులు తీసుకువచ్చారు. మిథున్‌రెడ్డిని జైల్లో నేల మీద పడుకోబెట్టారని లాయర్లు చెప్పారు. మంచం ఇచ్చామని ప్రభుత్వ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్‌తో మాట్లాడారు న్యాయమూర్తి. జైలు సూపరింటెడెంట్ కోర్టుకు రావాలని న్యాయమూర్తి ఆదేశించారు. డీఎస్పీను పంపిస్తామని న్యాయస్థానానికి సూపరింటెండెంట్ రాహుల్ తెలిపారు. కాగా.. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి రిమాండ్‌పై ప్రకటన విడుదల చేశారు. మిథున్ రెడ్డికి జైలు మెడికల్ ఆఫీసర్‌తో ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. బీపీ, హార్ట్‌రేట్, ఆక్సిజన్ స్థాయిలతో సహా అన్ని వైటల్స్ సాధారణ స్థాయిలో ఉన్నాయని వివరించారు. వైద్య పరీక్షల తర్వాత మిథున్‌రెడ్డిని బ్యారేక్‌కు తరలించామని చెప్పుకొచ్చారు. మిథున్‌రెడ్డి ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారని రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరిం-టెండెంట్ రాహుల్ పేర్కొన్నారు.

## పదిఏండ్ల నిరీక్షణకు తెర

**కాంగ్రెస్ సర్కార్ ...ప్రజా పాలనతోనే సాధ్యం**

**పేదలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం**




**రాయపర్తి (జై భీమ్ న్యూస్)**

పాలకుర్తి శాసనసభ్యురాల హనుమాండ్ల యశస్విని రెడ్డి మరియు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు.. రాయపర్తి మండలం గన్నారం గ్రామంలో 10 సంవత్సరాల నిరీక్షణకు తెరదించుతూ ఈరోజు అర్హులైన పేద ప్రజలకు గ్రామపంచాయతీ ఆవరణలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. దిరేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పార్టీ అధ్యక్షుడు చెట్టే ఎల్లేష్, మండల పార్టీ నాయకులు జనగాం యాకయ్య పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్బరబోయిన సారంగం గ్రామ సీనియర్ నాయకులు అల్లాడి రాజు,మేడ సుధాకర్ జనగాం యాకయ్య చిన్న,లిఅబ్బరబోయిన సోమరాజు, రెవెన్యూ సిబ్బంది మరియు డీలర్ లివశపాక యాకయ్య,గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## తొలిరోజు లోక్‌సభలో గందరగోళం

**విపక్షాల నిరసనల మధ్యే నేటికి వాయిదా**


**న్యూఢిల్లీ,జూలై21(జై భీమ్ న్యూస్):**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు తొలిరోజే వాడీవేడిగా జరిగాయి. పెహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్, ఎయిర్ ఇండియా ప్రమాదాలపై ప్రధాని మోడీ స్పందించాలని ప్రతిపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. సభ మొదలైన కాసేపటికే ఆపరేషన్ సింధూర్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యంపై నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అయితే ఈ విషయంపై తర్వాత చర్చల్లో అనుమతిస్తానంటూ స్పీకర్ ఓం బిర్లా చెప్పినా.. ప్రతిక్ష ఎంపీలు ప్రధాని మోడీ వివరణ ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. దాంతో ప్రతిపక్ష సభ్యుల నిరసనల మధ్యే.. సభ ప్రారంభమైన 20 నిమిషాలకే మధ్యాహ్నం వాయిదాపడింది. తిరిగి ప్రారంభమైన మళ్లీ 2 గంటలకు.. ఆ తర్వాత 4 గంటలకు వాయిదాపడింది. ఈ అంశాలపై ప్రతిపక్షాలు పట్టువీడకపోవడంతో స్పీకర్ ఓంబిర్లా సభను నేటికి వాయిదా వేశారు.

జై భీమ్ POWER OF PEOPLE

# పెద్ది మూవీ కోసం రామ్ చరణ్ కసరత్తులు


రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'పెద్ది' సినిమా కోసం అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. ఇందులో చరణ్ డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా కోసం తాను వర్క్‌వుట్స్ చేస్తున్నట్లు- తెలుపుతూ రామ్ చరణ్ ఓ ఫొటో షేర్ చేశారు. ప్రస్తుతం అది వైరల్ అవుతోంది. జిమ్‌లో వర్క్‌వుట్స్ చేస్తోన్న ఫొటోను షేర్ చేసిన ఆయన ..'పెద్ది కోసం మారుతున్నాను ఇలా.. దృఢమైన సంకల్పం.. గొప్ప ఆనందం' అనే క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆయన న్యూలుక్ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ 'పెద్ది' గ్లింప్స్‌లోని కొన్ని సన్నివేశాలతోనే పాన్ ఇండియా స్థాయిలో సినిమాపై ప్రత్యేకమైన ఉత్సుకతని రేకెత్తించింది చిత్రబృందం. అందుకు దీటు-గానే బుచ్చిబాబు సినిమాని రూపొందిస్తున్నారు. తాజాగా చెర్రీ లుక్‌తో ఆ అంచనాలు మరింత పెరిగాయి.



# కోట మృతి సినీరంగానికి తీరని లోటు

### కుటుంబ సభ్యులను పరామర్శించిన మోహన్ బాబు

ఇటీవల కోట శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మరణవార్త విని తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురయ్యానని నటు-డు మంచు మోహన్‌బాబు తెలిపారు. తన బ్యానర్‌లో వచ్చిన చాలా సినిమాల్లో కోటతో కలిసి నటించానన్నారు. ఆయన విలన్‌గా, కామెడియన్‌గా ఏ డైలాగ్ అయినా అవలీలగా చెప్పే గొప్ప నటు-డు కోట అని మంచు మోహన్‌బాబు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు- చెప్పారు. అప్పటి, ఇప్పటి హీరోలతో కలిసి పని చేసిన కోట శ్రీనివాసరావు మరణం సినీ పరిశ్రమని విషాదంలో ముంచెత్తింది. ఇక కోట మృతి చెందిన సమయంలో చాలా మంది ప్రముఖులు ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అయితే ఆ రోజు మోహన్ బాబు రాలేదు. ఈ సందర్భంగా సోమవారం కోట కుటుంబాన్ని పరామర్శించారు మంచు మోహన్ బాబు. ఈ సందర్భంగా ఆయన కోటతో తన సన్నిహిత అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కోట శ్రీనివాసరావు మా కుటుంబానికి అత్యంత ఆప్తులు. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా, మా కుటుంబానికి, అలాగే తెలుగు సినీ పరిశ్రమకు తీరనిలోటు- అని మోహన్ బాబు ఎమోషనల్‌గా మాట్లాడారు. ఆయన మరణించిన రోజు తాను హైదరాబాద్‌లో లేకపోవడం బాధాకరమని, ఆ వార్త తనను ఎంతో కలచివేసిందని చెప్పారు. కోట శ్రీనివాసరావు లేని లోటు- తీర్చలేనిది. ఆయన నటన, సంభాషణల శైలి తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని మోహన్ బాబు భావోద్వేగంగా మాట్లాడారు.





# మండుటెండల్లో 53రోజులు క్లైమాక్స్ షూటింగ్



మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏఎం రత్నం నిర్మాణంలో తెరకెక్కిన పీరియాడికల్ యాక్షన్ మూవీ 'హరిహర వీరమల్లు' చిత్రం జులై 24న విడుదల కానున్నది. ఐదేళ్లుగా షూటింగ్ జరుపుకుంది. ఇక సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో హీరోయిన్ నిధి అగర్వాల్ , నిర్మాత ఏఎం రత్నం వరుస ప్రమోషన్లు చేసారు. అయితే తనకెంతో ఇష్టమైన నిర్మాత ఏఎం రత్నం కోసం పవన్ కళ్యాణ్ తన పాత పంథాని పక్కన పెట్టుకుని చాన్నాళ్ల తర్వాత మీడియా ముందుకు రావడం విశేషం. ప్రెస్‌మీట్‌లో తన మనసులోని భావాలను పంచుకున్నారు. హరిహర వీరమల్లు సినిమాకు సంబంధించిన అనేక అంశాలను ప్రస్తావించిన ఆయన, ఈ ప్రాజెక్ట్ పట్ల తన కమిట్‌మెంట్, ఇండస్ట్రీపై తన ప్రేమను మరోసారి చాటారు. సినిమా బతకాలి' అన్న ఒక్క ఉద్దేశంతోనే ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు- చేశానని పవన్ స్పష్టం చేశారు. ప్రీ-రిలీజ్ తర్వాత ఈ అవకాశం దక్కుతుందో లేదో తెలియక, తన మనసులోని భావాలను పంచుకోవాలని అనిపించిందన్నారు. ఈ సినిమా ఎంతో క్లిష్ట పరిస్థితుల్లో సాగిందని పవన్ తెలిపారు. కరోనా విజృంభించిన సమయంలో, షూటింగ్ స్తంభించడంతో పాటు- పలు సాంకేతిక, ఆర్థిక సమస్యలు ఎదురయ్యాయన్నారు. దర్శకుడు క్రిష్, రచయిత సాయిమాధవ్ బుర్రా తపన చూసి, రాజకీయాల్లో బిజీగా ఉన్నప్పటికీ, సినిమా పూర్తి చేయాలని నిర్ణయించుకున్నానన్నారు. మండుటెండల్లో 57 రోజులు క్లైమామామాక్స్ షూట్ చేశాం. చాలా కాలం తర్వాత మళ్లీ మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్ చేశా. ఈ సినిమా -ల్గ÷కె-మాక్స్ సీన్లు అందరికీ ప్రేరణ కలిగిస్తాయి అని పవన్ చెప్పుకొచ్చారు. ఈ సినిమా కోసం నిర్మాత ఎదుర్కొన్న కష్టాలను చూసి, తన వంతు బాధ్యతగా ఈ సినిమాను చేయాలని భావించానని పవన్ తెలిపారు. నిర్మాత కనుమరుగు కాకూడదు అనే ఉద్దేశంతో నాపై నాకున్న గౌరవంతో, ఇండస్ట్రీపై ప్రేమతో ఈ సినిమాను చేశా అన్నారు. మూవీకి కీరవాణిగారి సంగీతమే ప్రాణం పోసింది,' అంటూ పవన్ కృతజ్ఞతలు తెలిపారు. నన్ను చాలా మంది విమర్శిస్తున్నారు. కానీ నన్ను అన్నం పెట్టిన ఇండస్ట్రీని మర్చిపోలేను. సినిమాపై గౌరవం గల వ్యక్తిగా, ఈ సినిమా కోసం మీ ముందుకు వచ్చాను అని పవన్ కళ్యాణ్ భావోద్వేగంగా చెప్పారు. ఇక నిధి ఈ సినిమా కోసం పడ్డ కష్టం చూసి నాకే సిగ్గుగా అనిపించిందని పవన్ అన్నారు.

# వీరమల్లు మూవీ కోసం చాలా కష్టపడ్డాం

### మూవీని ప్రమోట్చేయడంనాకు తెలియదు
### ఎఫ్‌డిసి చైర్మన్‌గా ఎంఎం రత్నం పేరు సిఫారసు
### మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ వెల్లడి

పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' మూవీ జులై 24న పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈసందర్భంగా టీమ్ స్పెషల్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఇందులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పోడియం లేకుండా మాట్లాడటం కష్టంగా ఉందని నవ్వుతూ పవన్ తన స్పీచ్‌ను ప్రారంభించారు. నా జీవితంలో సినిమాపరంగా మీడియాతో మాట్లాడడం ఇదే తొలిసారి. సినిమాను ఎలా ప్రమోట్ చేసుకోవాలో నాకు తెలియదు. దీనికోసం ఇంత కష్టపడ్డాం అని చెప్పడం నాకు మొహమాటంగా ఉంటుంది. నేను ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో నా ఫొటోలు కూడా పేపర్లో వేయలేదు. దీంతో పబ్లిసిటీ లేకుండానే నా సినిమాలు రిలీజ్ అయ్యాయి. సినిమా గురించి నాకు ఏం మాట్లాడాలో తెలియదు. . సినిమాను తెరకెక్కించాలంటే ఎన్నో యుద్ధాలు చేయాలి. మన చిత్ర పరిశ్రమని పాన్‌ఇండియా స్థాయికి తీసుకువెళ్లిన వ్యక్తి రత్నం. ఈ సినిమా చాలా ఒడుదొడుకులు ఎదుర్కొంది. నేను పాలిటిక్స్‌కు వెళ్లిపోయిన తర్వాత సినిమాకు -టైం ఇవ్వలేకపోయాను. అయినప్పటికీ నా బెస్ట్ ఇచ్చాను. గతంలో నేను నేర్చుకున్న మార్షల్‌ఆర్ట్స్ ఈ సినిమాకు ఎంతో పనికి వచ్చిందని పవన్ వివరించారు. ఈ సినిమాకు క్లైమాక్స్ ఆయువుపట్టు-. కోహినూర్ వజ్రం చుట్టూ కథ తిరుగుతుంది. క్రిష్ చాలా మంచి కాన్సెప్ట్‌తో ముందుకు వచ్చారు. ఆయనకు మా టీమ్ అందరి తరఫున కృతజ్ఞతలు. ఒక్కోసారి ఇండస్ట్రీ చాలా కఠినంగా ఉంటుంది. రత్నం ఎంతో ముందుచూపు ఉన్న నిర్మాత. ఆయన ఈ సినిమా కోసం ఎంతో నలిగిపోయారు. ఈ సినిమా పూర్తవుతుందా, లేదా? అని అనుకున్నప్పుడు దీనికి కీరవాణి ప్రాణం పోశారు. ఒక్కోసారి డబ్బులు, సక్సెస్ కోసం కాదు ఇండస్ట్రీ బాగుకోరే వ్యక్తుల వెంట నిలవడం ఎంతో ముఖ్యం. అందుకే ప్రత్యర్థులు తిడుతున్నా ఈ మీటింగ్‌కు వచ్చాను. ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా రత్నం పేరును ప్రతిపాదించాను. నాకు సినిమా అన్నం పెట్టింది. సినిమా అంటే నాకు ప్రాణవాయువుతో సమానం అని పవన్ తెలిపారు. మన ప్రభుత్వం చిత్రపరిశ్రమను ఎంతో ఆదరిస్తోంది. అందుకే ఈ సినిమా ప్రచారంలో భాగం కావాలని వచ్చాను. చిరంజీవి కుమారుడైనా, తమ్ముడైనా ఎవరైనా టాలెంట్ లేకపోతే నిలబడలేరు. రేపు నా కుమారుడైనా అంతే. ఇక్కడ ప్రతిభే ముఖ్యం అని పవన్ పేర్కొన్నారు. ఈ సినిమా కోసం తెల్లవారుజామున 2 గంటలకు లేచి కష్టపడేవాడిని. జ్యోతికృష్ణ ఎంతో సత్తా ఉన్న దర్శకుడు. ఈ సినిమా ఫలితం పూర్తిగా ప్రజల చేతిలో ఉంటుంది. మిగతా వారితో పోలిస్తే నేను కొన్ని పనులు చేయలేను. సుస్వాగతం సినిమాలో బస్సు మీద ఎక్కి డ్యాన్స్ చేయమన్నారు. నేను చేయలేక చచ్చిపోయా. యాక్షన్ సీక్వెన్స్ కూడా మార్షల్ ఆర్ట్స్ చేశా కాబట్టి అవగాహన ఉంది. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అని వేరు చేయడం నాకు నచ్చదని పవన్ అన్నారు. ఈ సినిమాలో 20 నిమిషాల ఫైట్ సన్నివేశానికి పవన్‌కల్యాణ్ కొరియోగ్రఫీ చేశారని దర్శకుడు జ్యోతికృష్ణ చెప్పారు. పవన్‌తో నటించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు- నటి నిధి అగర్వాల్ అన్నారు.